చింతల్ ఆగ్రోస్‌లో అగ్నిప్రమాదం

- దగ్ధమైన పలు ఫైళ్లు

జీడిమెట్ల, జూన్ 20: చింతల్‌లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన ఆగ్రోస్ ప్రాంతీయ కార్యాలయంలో స్వల్ప అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ సంఘటనలో పలు ఫైళ్లు దగ్ధమయ్యాయి. ఘటన జరిగి నాలుగు రోజులు కావస్తుండగా విషయం ఆలస్యంగా తెలిసింది. గురువారం జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు రావడంతో వెలుగులోకి వచ్చింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పెండింగ్ పనులను పూర్తిచేయాలి

సమీక్ష సమావేశంలో నిజాంపేట్ మేయర్ నీలాగోపాల్‌రెడ్డి

సమీక్ష సమావేశంలో పాల్గొన్న మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, కమిషనర్ రామకృష్ణారావు తదితరులు

దుండిగల్, జూన్ 20: పెండింగ్ పనులను పూర్తిచేయాలని మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్(ఎన్ఎంసీ)కార్యాలయంలో వివిధ విభాగాల అధికారులతో గురువారం మేయర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులతో పాటు పెండింగ్‌లో ఉన్న పలు నిర్మాణ అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పనపై చర్చించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేయాలని అన్నారు. పెండింగ్ దశలో ఉన్న పలు అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదేవిధంగా వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని కార్పొరేషన్ పరిధిలో రోడ్లు, డ్రైనేజీలు, ఎస్ఎన్‌డీపీ నాలా, ట్రాఫిక్ ఇబ్బందులు, రోడ్ ప్యాచ్ వర్క్స్, విద్యుత్ తీగలకు అడ్డుగా వస్తున్న చెట్ల కొమ్మల తొలగింపు, విద్యుత్ స్తంభాలు, వరదనీటి తొలగింపు, పురాతన నిర్మాణ సముదాయాల పట్ల తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. ఇంజినీరింగ్, టౌన్‌ప్లానింగ్, శానిటేషన్, ఎలక్ట్రికల్, హార్టికల్చర్, మాన్సూన్ టీమ్, ఆయా విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో కమిషనర్ రామకృష్ణరావు, ఎస్ఈ సత్యనారాయణ, కార్పొరేటర్లు ఆగంపాండు ముదిరాజ్, చిట్ల దివాకర్, ఇంద్రజిత్‌రెడ్డి, సురేశ్‌రెడ్డి, ఏనుగుల శ్రీనివాస్‌రెడ్డి, ఎన్ఎంసీ ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి భరోసా

చెక్కులు పంపిణీ చేస్తున్న శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్, జూన్ 20: నిరుపేదల ఆరోగ్యానికి సీఎం సహాయ నిధి అండగా నిలుస్తున్నదని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. నియోజకవర్గంలో సీఎం సహాయ నిధి పథకం కింద 17మందికి మంజూరైన రూ.3.96 లక్షల చెక్కులను ఎమ్మెల్యే గురువారం తన నివాసంలో అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరంతర సేవల ద్వారా పేదలకు ఎంతో తోడ్పాటునిస్తున్నదని అన్నారు. సీఎం సహాయ నిధి బాధితులకు కొండంత అండగా నిలుస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. బాధితులకు సకాలంలో ఆర్థిక సాయం అందేలా తాను ఎప్పటికప్పుడు సంబంధిత విభాగాలతో సమన్వయం చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రంగారావు, గొట్టిముక్కల పెద్ద భాస్కర్‌రావు, కాశీనాథ్‌యాదవ్, రాంచందర్, అంకారావు, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

మంచి అలవాట్లతోనే ఆరోగ్యవంతమైన సమాజం

నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ సృజన

శేరిలింగంపల్లి, జూన్ 20: నులిపురుగుల నివారణ కోసం పరిశుభ్రమైన పరిసరాలతో పాటు ఆరోగ్యవంతమైన అలవాట్లను అలవరుచుకోవాలని రంగారెడ్డి జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ సృజన అన్నారు. గురువారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శేరిలింగంపల్లి పాథమిక ఆరోగ్య కేంద్రంలో అధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ చందర్‌తో కలిసి నివారణ మాత్రలు పంపిణీ చేశారు. నులి పురుగుల వ్యాప్తి నివారించడానికి గోర్లను చిన్నగా, పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సరిపడ నీరు తాగాలని, వండిన ఆహార పదార్థాలపై మూతలు సక్రమంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ చందర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం..

మియాపూర్: పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రతతో వ్యాధులు దరిచేరవని మియాపూర్ కార్పొరేటర్, బల్దియా కౌన్సిల్ సభ్యుడు ఉప్పలపాటి శ్రీకాంత్ పేర్కొన్నారు. చేతులను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకుంటూ ఉండాలని పిలుపునిచ్చారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మక్తా మహబూబ్‌పేట్‌లోని ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు కార్పొరేటర్ శ్రీకాంత్ నులిపురుగుల నివారణ మందును వేశారు. కార్యక్రమంలో హెచ్ఎం హరిత, రాజు, స్వప్న, సుజాత, మానస వీణ, రజిత, మహేశ్, ఆగమయ్య, స్థానిక నేతలు నర్సింగ్‌రావు, జంగం, మల్లేశ్ పాల్గొన్నారు.

ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ ఉన్నత పాఠశాలలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్‌గౌడ్ చిన్నారులకు మందులను వేశారు. కార్యక్రమంలో డాక్టర్ విజయ్‌చంద్ర, హెచ్ఎం రాధాపద్మజ, మనోహర్‌రెడ్డి, ప్రియాంక, సుజీల, జ్యోతి, శశిరేఖ, సంతోషి, రాజ్యలక్ష్మి, పార్టీ నేతలు సమ్మారెడ్డి, శివరాజ్, విఠల్, పోశెట్టి, నర్సింహులు, సంతోష్, ఉమేశ్ తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల మందు పంపిణీ..

బాలానగర్: చిన్నారులకు నులిపురుగుల మందు శ్రీరామరక్షగా నిలుస్తుందని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి అన్నారు. వినాయక్‌నగర్‌లోని పీహెచ్‌సీలో డాక్టర్ మమత ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణ మందు పంపిణీకి ఆయన హాజరయ్యారు. విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను వేశారు. ఆయన మాట్లాడుతూ ఆరు నెలలకోసారి మాత్రలు వేసుకుంటే విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పీహెచ్‌సీ డాక్టర్ రాజలక్ష్మి, సీహెచ్‌వో మన్నదమ్మ, పీహెచ్ఎన్ రాములమ్మ, ఏఎన్ఎం రోహిణి, ఇందిర, ఆశావర్కర్లు, బీఆర్ఎస్ నేత మందడి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు నులిపురుగుల నివారణ మాత్రలు వేస్తున్న మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలి

జగద్గిరిగుట్ట: విదార్థి దశలోనే ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటిస్తే భవిశ్యత్‌లో మెరుగైన పౌరులుగా మారుతారని వైద్యులు సూచించారు. నులిపురుగుల నివారణకు మందులు పంపిణీ చేశారు. రంగారెడ్డినగర్‌లో డాక్ట ర్ అఖిల, నాయకులు పాల్గొన్నారు. జగద్గిరిగుట్టలో కార్పొరేటర్ జగన్, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మాత్రలు వేస్తున్న రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ సృజన, కార్పొరేటర్ రాగం, వైద్యాధికారి డాక్టర్ చందర్

ఆల్విన్ కాలనీ డివిజన్‌లో చిన్నారులకు నివారణ మందును వేస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్‌గౌడ్

నులిపురుగుల నివారణ మందును విద్యార్థికి వేస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి



రంగారెడ్డినగర్‌లో చిన్నారికి మాత్రలు వేస్తున్న డాక్టర్ నిఖిల, నాయకులు

మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేత

విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందిస్తున్న రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు, సంస్థ డైరెక్టర్ మహమ్మద్ హబీబుల్లా, ప్రిన్సిపాల్ వెంకటనర్సింహారెడ్డి

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 20: ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేయడం అభినందనీయమని వర్సిటీ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు అన్నారు. గురువారం జేఎన్‌టీయూహెచ్ పరిధి జగిత్యాల, మంథని కళాశాలల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆనీవా ఇంజినీరింగ్ ప్రైవేట్ సంస్థ ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్ చెక్కులను వర్సిటీ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు, సంస్థ డైరెక్టర్ మహమ్మద్ హబీబుల్లా విద్యార్థులకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ సంస్థ సామాజిక సేవలో భాగంగా 36 మంది మెరిట్ విద్యార్థులకు పదివేల చొప్పున అందజేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులు మరింత కష్టపడి చదవి సమాజానికి ఉపయోగపడాలని సూచించారు. కార్యక్రమలలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటనర్సింహరెడ్డి, విద్యార్థులు ఉన్నారు.

సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ కరుణాకర్‌గౌడ్ అన్నారు. హఫీజ్‌పేట్ డివిజన్ ఇంజినీర్స్ ఎన్‌క్లేవ్‌లో 320డి లయన్స్ డిస్ట్రిక్ట్ పరిధిలోని జోన్ చైర్మన్లతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ సేవలను రానున్న రోజుల్లో మరింత విస్తృతం చేస్తామని తెలిపారు. సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చైర్మన్ కొండా విజయ్‌కుమార్, శేఖర్‌గౌడ్, వెంకటేశ్, మహేందర్ తదితరులు ఉన్నారు.

- మాదాపూర్

విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహం

కొంపల్లి విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహాన్ని అందిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

కుత్బుల్లాపూర్, జూన్ 20: పదో తరగతిలో ప్రతిభ కనబర్చిన కొంపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శ్రీవెంకటసాయి ఆర్యవైశ్య వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఆర్థిక సహకారాన్ని అందించారు. గురువారం పాఠశాల ఆవరణలో నాగహన్సిక, జి.ఆకాంక్ష, తనూషలకు మెమోంటో, ప్రశంస పత్రాలతో పాటు ఆర్థిక సహకారాన్ని అందించి అభినందించారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పార్మి వెంకటేశం, కైలాశ్ అశోక్, ఎంజీ శంకర్‌గుప్తా, పాఠశాల హెచ్ఎం కృష్ణ, నవత పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

సుదర్శన్‌రావు సేవలు మరువలేనివి

తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ (టీఆర్ఎస్) పార్టీ వ్యవస్థాపక సభ్యుడు మాధవరం సుదర్శన్‌రావు జయంతి సందర్భంగా మూసాపేటలోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్సీ కుర్మయ్యగారి నవీన్‌కుమార్ పూలమాలతో నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమానికి, టీఆర్ఎస్ బలోపేతానికి ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం అన్నదాన నిర్వహించారు. కార్యక్రమంలో బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్, మాధవరం అభిలాష్, రఘునందన్ నేత తదితరులు ఉన్నారు.

– కేపీహెచ్‌బీకాలనీ

రామోజీరావుకు ఘన నివాళి..

20 కేపీహెచ్‌బీ 5,6 మీడియా రంగంలో నూతన ఒరవడిని సృష్టించి తెలుగు భాష గొప్పదనాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు రామోజీరావు అని కేపీహెచ్‌బీకాలనీ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు అన్నారు. గురువారం కాకతీయ సేవా సమితి కార్యాలయంలో రామోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలుగు మీడియా రంగానికి ఆయన మార్గనిర్దేశం చేశారని, పలు రంగాల్లో అందించిన సేవలందించారని కొనియాడారు. కాకతీయ సేవా సమితి చైర్మన్ ఎర్రా నాగేశ్వర్‌రావు, కార్యదర్శి గణేశుని అజయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

- కేపీహెచ్‌బీకాలనీ

వేర్వేరు చోట్ల ఇద్దరు అదృశ్యం

కుత్బుల్లాపూర్, జూన్ 20: వేర్వేరు సంఘటనల్లో మహిళతో పాటు బాలిక అదృశ్యమైన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల ప్రకారం.. దూలపల్లి ఉమామహేశ్వరకాలనీకి చెందిన మౌనిక(22) భర్త రాజుతో కలిసి ఉంటుంది. ఈనెల 18న తన భర్తతో రాత్రి అన్నం తినిపడుకొని, మరుసటి రోజు ఉదయం లేచి చూసే సరికి మౌనిక ఇంట్లో కన్పించలేదు. ఆచూకీ కోసం చుట్టు పక్కల వెతకగడంతో పాటు బంధువులతో ఆరాతీసినా ఫలితం లేకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కొంపల్లిలో మైనర్ అదృశ్యం..

కుషాయిగూడ కాప్రా ప్రాంతానికి చెందిన కె.కల్పన(15) కొంపల్లిలోని ఓమ్‌బుక్స్ క్యాంపస్‌లో చదువుకుంటుంది. ఈనెల 18న క్యాంపస్ వాచ్‌మెన్‌తో తాను బయటకు వెళ్లి వస్తానని చెప్పి తిరిగి కళాశాలకు, ఇంటికి చేరుకోలేదు. బాధితురాలి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా హిందూ సామ్రాజ్య దినోత్సవం

దుండిగల్, జూన్ 20: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, ప్రగతి నగర్, నిజాంపేట్లల్లో హిందూ సామ్రాజ్య దినోత్సవం గురువారం నిర్వహించారు. ఛత్రపతి శివాజీ చిత్ర పటానికి, విగ్రహానికి పూలమాలలు వేశారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం శివాజీ చేసిన అసమాన సేవను గురించి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వివిధ హిందూ సంఘాల ఆధ్వర్యంలో ప్రగతినగర్ శివాజీ చౌరస్తా, నిజాంపేట్ డబుల్ బెడ్రూం ఇండ్ల సమీపాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎంఆర్ఎస్ రాజు, వెంకటేశం, నాగిశెట్టి శేషారావు, బేతి రాజారెడ్డి, నరేంద్రచౌదరి, రామచంద్రనాయక్, సత్యనారాయణ, రచ్చ చక్రధర్, విజయ్, విక్రమ్, కౌశిక్‌నాయుడు, పద్మప్రసాద్, ఎల్లా సుబ్బారెడ్డి, బాబు నాయుడు, సూర్యనారాయణ, రామారావు, బాల చెన్నారెడ్డి, మోహన్‌రావు, సుధీర్, విశ్వనాథ్, విజయకుమార్, ఎల్లస్వామి, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతుల్లేని పాఠశాల సీజ్

దుండిగల్, జూన్ 20: ప్రభుత్వ అనుతులు లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలను మండల విద్యాశాఖ అధికారులు గురువారం సీజ్‌చేశారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధి మల్లంపేట్ సాయిబాలాజీకాలనీలో 'శ్రీ విద్యాధర ఎడ్యుకేషన్ పేరుతో నిర్వహిస్తున్న పాఠశాల'కు అనుమతులు లేవని అధికారులకు ఫిర్యాదులు అందాయి. దీంతో జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి ఆదేశాల మేరకు గురువారం మండల విద్యాశాకాధికారి వసంతకుమారి స్కూల్‌ను సందర్శించి తనిఖీలు నిర్వహించారు. అనుమతులకు లేకపోవడంతో సీజ్ చేశారు. కార్యక్రమంలో ఎంఎల్వో రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మల్లంపేట్‌లోని విద్యాధర పాఠశాలను సీజ్ చేస్తున్న ఎంఈవో వసంతకుమారి ఎంఎల్వో రమేశ్

అక్రమ నిర్మాణాలను అరికట్టాలి



శేరిలింగంపల్లి డీసీకి వినతిపత్రం అందజేస్తున్న సిద్ధిక్‌నగర్ కాలనీవాసులు

కొండాపూర్, జూన్ 20: శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని కొండాపూర్ డివిజన్ అంజయ్యనగర్, సిద్ధిక్‌నగర్ కాలనీల్లో అక్రమ నిర్మాణాలను అరికట్టాలని శేరిలింగంపల్లి డిప్యూటీ కమిషనర్ రజినీకాంత్‌రెడ్డికి సిద్ధిక్‌నగర్‌వాసులు వినతిపత్రం అందజేశారు. రోడ్లను ఆక్రమిస్తూ, అనుమతులు లేకుండా 5 అంతస్తులకు పైగా నిర్మాణాలను కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. దీంతో స్థానికంగా డ్రైనేజీ, మంచినీటి, పార్కింగ్‌లకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు డీసీకి తెలిపారు. అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని డీసీ హామీ ఇచ్చినట్లు స్థానికులు తెలిపారు. వినతి అందజేసిన వారిలో చందు, కాలనీవాసులు శంకర్, రాజు, విజయ్, యాదయ్య, కేతన్, తదితరులు ఉన్నారు.

యువకుడి ఆత్మహత్య

పిల్లి వీరబాబు

కుత్బుల్లాపూర్, జూన్ 20: మద్యానికి బానిసై పురుగుల మందుతాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు వివరాల ప్రకారం.. అంగడిపేట్ సుగుణమ్మకాలనీకి చెందిన పిల్లి వీరబాబు(35) డ్రైవర్. కొంతకాలంగా వీరబాబుకు మరో మహిళతో అక్రమ సంబంధం ఉండడంతో భార్య శాంతి నిలదీసింది. దీంతో నిత్యం గొడవలు జరిగేవి. మనస్తాపానికి గురై మద్యానికి అలవాటు పడ్డాడు. ఈనెల 18న శాంతి తన కొడుకు విజయవాడలోని ఓ పాఠశాల నుంచి టీసీ తీసుకొచ్చేందుకు వెళ్లింది. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో వీరబాబు పురుగుల మందు తాగాడు. గమనించిన స్థానికులు ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం గాంధీకి తరలించారు. గాంధీలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందిన్నట్లు అక్కడి వైద్యులు నిర్ధారించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

కుత్బుల్లాపూర్, జూన్ 20: అంతర్గతంగా నెలకొన్న భూగర్భ డ్రైనేజీ, వీధి దీపాల సమస్యలపై గురువారం స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు కలిసి వినతిపత్రాలను అందించారు. అనంతరం సంబంధిత విభాగం అధికారులతో ఫోన్‌లైన్లో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న వెంకటేశ్వనగర్ వెల్ఫేర్ అసోషియేషన్ ప్రతినిధులు

లార్వా దశలోనే నియంత్రించాలి

ముళ్లకత్వ చెరువులో దోమల నియంత్రణ చర్యలను పరిశీలిస్తున్న మాజీ కార్పొరేటర్ బాబురావు

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 20: లార్వా దశలోనే దోమల నియంత్రణకు పక్కాగా చర్యలు తీసుకోవాలని మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు అన్నారు. గురువారం బాలాజీనగర్ డివిజన్‌లోని ముళ్లకత్వ చెరువులో సర్కిల్ ఎంటమాలాజీ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన ఆయిల్‌బాల్స్ వదిలే పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ముళ్లకత్వ, కాముని చెరువుల్లో గుర్రపు డెక్క ఏపుగా పెరిగిందని, మురుగునీరు, గుర్రపుడెక్కను ఆవాసాలుగా మార్చుకొని దోమలు వృద్ధి చేందుతున్నాయన్నారు. కాలనీలు, బస్తీల్లో దోమలతో ప్రజలు నిద్రలేని రాత్రులను గడపాల్సి వస్తుందన్నారు. దోమలను లార్వా దశలోనే నియంత్రించే పనులను క్రమం తప్పకుండా చేయాలన్నారు. ఆయిల్ బాల్స్ వేయడంతో పాటు చెరువులలో గుర్రపు డెక్కను తొలగించాలన్నారు. కార్యక్రమంలో ఏఈ నగేశ్, మహేందర్‌రెడ్డి, దామోదర్, ఎన్జీవో రవి, బాబు తదితరులు ఉన్నారు.

IN THE COURT OF THE II ADDITIONAL DISTRICT & SESSIONS JUDGE, CUM II ADDITIONAL METROPOLITAN JUDGE CUM II ADDITIONAL FAMILY COURT : MEDCHAL-MALKAJGIRI DISTRICT AT MEDCHAL
GWO.P.No.: 9 of 2024

BETWEEN:
1) P.Himabindu ... Petitiners
AND
All Concerned ... Respondents
To
All Concerned ... Respondents

Whereas the above named Petitioners filed the above GWOP for Grant a permission to alienate property of the minor namely Kumarajugadda Tejaswi D/o. Late Kumarajugadda Sreenivas in respect of all that part and parcel of the Southern Part of House bearing no. 05-087 (PTIN No. 1150400411) Huda Layout on Plot No. 87/Part (South Side) Type no.B, admeasuring 144 Sq.yds., or equivalent to 120.38 Sq.mtrs., (out of 288 sq.yards) with a plint area of 180 Sq.feet (RCC) in Sq.Nos. 273, 274, 275 & 277 (Part) of Sri Sai Ramchandra Naik Nagar, Situated at Jeedimetla Village, Quthbullapur Mandal, Under GHMC Circle, Medchal Malkajgiri District. The same is stand posted on **08-08-2024** for your appearance at 10-30 A.M before this Hon'ble Court, either in person or through an advocate duly instructed by you, failing which the matter will be decided on merits, by setting you exparte.

// By Order of the Court //
M/s. **K.SRINIVASA REDDY**
M.DEEPIKA REDDY,
K.UPENDER
Advocates
Flat No.401, Tulip Siri, 16-2-751/55/21, GA-2, SBH Colonies, Gaddiannaram, Hyderabad-500060. Cousel for the Petitioners.